నవభూమి
పాలమూరు
అనుబంధం
23 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in




### ఆయిల్ పామ్ సాగు టార్గెట్‌ను

# పూర్తి చేయాలి



**గద్వాల-నవభూమి** : జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని, నిర్దేశించిన టార్గెట్ లక్ష్యానికి చేరుకోవాలని కలెక్టర్ బీఎం.సంతోష్ సూచించారు. ఇందుకోసం రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి సాగు వైపు అడుగులు వేసేవిధంగా చూడాలని ఆదేశించారు. శనివారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఉద్యానవన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పదివేల ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు ఆరు వేల ఎకరాల్లో సాగు అయ్యిందని మిగిలిన నాలుగు వేల ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేవిధంగా చూడాలని అన్నారు. ఇందుకోసం రైతులకు అవగాహన కల్పించాలని ఇందులో ఆయిల్ పామ్ సాగుకు, ఇతర పంటల సాగుకు ఉన్న తేడా, లాభాలు, కూలీల వ్యధలు వంటి వాటివి వివరించాలన్నారు. అదేవిధంగా ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని వివరించాలని అన్నారు. ఇప్పటికే సాగు చేసిన రైతుల అనుభవాలను వారితో పంచుకునే విధంగా వారితో ఒక సమావేశం నిర్వహించాలని సూచించారు. సాగు పెంచితేనే జిల్లాలో ఆయిల్‌మిల్లు ఏర్పాటు అవుతుందని, దానివలన మార్కెట్ కష్టాలు తప్పుతాయని వివరించారు. రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా అందించే సేవలను వివరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఉద్యానవన అధికారి అక్బర్‌బాష, వ్యవసాయ అధికారి సక్రియానాయక్, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి పాల్గొన్నారు.

# ఇరకాటంలో ఇంటర్ విద్య

**వనపర్తి-నవభూమి** : వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇరకాటంలో పడ్డారు. కళాశాలలు తెరుచుకొని మూడు నెలలైనా.. వివిధ సబ్జెక్టులకు అధ్యాపకులు లేక విద్యార్థులు బోధనకు నోచుకోవడంలేదు. కొన్ని కళాశాలల్లో ఇంగ్లిష్ పుస్తకమే తెరుచుకోలేదు. సర్కార్ కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న నిరుపేద విద్యార్థులకు దిక్కుమొక్కు లేకుండాపోయింది.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వివిధ సబ్జెక్టులకు సంబంధించి 64పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో గతేడాదిలోనూ గెస్ట్ లెక్చరర్స్ పనిచేశారు. ప్రస్తుత వి ద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈపాటికే ఖాళీలను భర్తీ చేసి బోధనలు ప్రా రంభించాల్సి ఉంది. కాలేజీలు తెరచుకుని మూడు నెల లు గడిచినా ఇప్పటి వరకు ఉలుకూపలుకు లేదు. దీం తో నిరుపేద విద్యార్థులంతా లెక్చరర్స్ లేని సబ్జెక్టుల్లో వెనుకబాటుకు గురవుతున్నారు. ఒక్కో కళాశాలలో ఒ క్కో సబ్జెక్టు వారీగా ఖాళీలున్నాయి. వీటిలో కొన్ని కళాశాలల్లో ఇంగ్లిష్‌కు కూడా లెక్చరర్స్ లేకపోవడంతో ఇప్పటివరకు పుస్తకమే తెరువలేదు. మరికొన్ని చోట్ల తెలుగు, కెమెస్ట్రీ, మాథ్స్ వంటివి కూడా బోధించడంలేదంటే విద్యార్థులు ఎలా ఉత్తీర్ణత సాధిస్తారన్నది ప్ర శ్నార్థకంగా మిగులుతుంది.

**ప్రిన్సిపాళ్లు కరువే..**

జిల్లాలోని 12 కళాశాలలకుగా నూ అయిదు కళాశాలలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లు కొనసాగుతున్నారు. వీరిలో ఒక్కొక్కరికి రెండు కళాశాలలను అప్పగించడంతో పర్యవేక్షణ లేకుండా పోయింది. ఇన్‌చార్జీలుగా బాధ్యతలు తీసుకున్నారే తప్పా కళాశాలలకు వెళ్లడం లేదు. ఇప్పటివరకు ఒకటి, రెండు దఫాలు మాత్రమే కాలేజీలకు వెళ్లినట్లు సమాచారం. అదికూడా డీఐవో వచ్చినప్పుడో.. కళాశాల ఫేర్‌వల్ ప్రోగ్రాం పెట్టినప్పుడో తప్పా కళాశాల పర్యవేక్షణకు మాత్రం రావడం లేదన్న వాదనలున్నా యి. ఇప్పుడున్న ప్రిన్సిపాళ్లలో కొందరు హైదరాబాద్ నుంచి రోజువారీ రాకపోకలు సాగిస్తున్నారు. ఇక వీరి ప్రయాణానికి సమయం సరిపోదని, ఇక కళశాలలకు ఎలా న్యాయం చేస్తారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఆత్మకూరు, పెద్దమందడి, వీపనగండ్ల, శ్రీరంగాపురం, పాన్‌గల్ కాలేజీలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లే ఉన్నారు.



# పేదలకు వరం 'పోషణ్ అభియాన్'



**అచ్చంపేట-నవభూమి** : పేదలకు వరం పోషణ్ అభియాన్ అని, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలలో బలమైన పౌష్టికా హారం అందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. పోషణ్ అభియాన్ పోషణ మా సం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి రా జేశ్వరి, ఆర్డీవో మాధవితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజే స్తుందన్నారు. ఎసీడీసీవో కమల, పోషణ బియాన్ డీసీ విజ్ఞాన్, ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఉమ్మాపూర్‌లో..**

వంగూరు: మండలంలోని ఉమ్మాపూర్‌లో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభి యాన్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పద్మ, ఎన్‌ఎం లక్ష్మీదేవ మ్మ, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ధర్మమే గెలిచింది




**మరికల్-నవభూమి** : సుప్రీం కోర్టు తీర్పుతో ధర్మమే గెలిచిందని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పో రాట సమితి వ్యవస్థాపకుడు ఇటుక రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్ హాల్‌లో శనివారం గౌరవ అధ్యక్షుడు గండి బాల్‌రాజ్ అధ్యక్షతన ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ మాదిగ ఉపకులాల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల నుంచి మాదిగ ఉపకులాలతో కలిసి దండోరా ఉద్యమం కొనసాగించి నేడు విజయం సా??ధించామన్నారు. ఈ క్రమంలో మాదిగ బిడ్డలు ఎందరో అమరులైనట్లు తెలిపారు. ఫలితంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు నాలుగు సంవత్సరాల్లోనే 25వేల పైచిలుకు ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. గండి బాల్‌రాజు మాట్లాడుతూ ఇటుక రాజు నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ మలిదశ ఉద్యమానికి మరోసారి ఊపిరి పోశారని అన్నారు. ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడుతూ దండోరా ఉద్య మాన్ని నిలబెట్టడానికి వర్గీకరణ సాధన కోసం అసెంబ్లీపైకి ఎక్కి దండోరా జెండా ఎగరవేసిన నాయకుడు అని కొనియాడారు. సుప్రీం కోర్టు ఏడుగురు ధర్మాసనంలో ఆరుగురు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఇటుక రాజు మాదిగ మండలానికి చేరుకోవడంతో మాదిగ ఉపకులాలు స్వాగతం పలికారు. డప్పులతో ర్యాలీగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరసనోళ్ల బాల్‌రాజు మాదిగ, కార్యదర్శి జోగు రామస్వామి, రమేష్, జంగ య్య, ఆంజనేయులు నర్వ కృష్ణయ్య, ఎలుక బాల్ రాజు, కుందేటి వెంకటయ్య పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఏటీఎం లూటీ



**పెబ్బేరు–నవభూమి** : భారతీయ స్టేట్ బ్యాంక్‌కు చెందిన ఏటీఎం కేంద్రంలో దొంగలు చొరబడి రూ.17.92లక్షల నగదును ఎత్తుకెల్లిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరులో చోటుచేసుకున్నది. రెండు రోజుల కిందటే చోరీ జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు కథనం ప్రకారం.. పెబ్బేరు బస్టాండ్ ఎదురు గా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో 19వ తేదీన మ ధ్యాహ్నం బ్యాంక్ సిబ్బంది నగదు జమ చేసి వెళ్లా రు. 20వ తేదీ తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంను గ్యాస్ కట్టర్ సాయంతో మెషిన్‌ను కత్తిరించి అందులో ఉన్న రూ. 17లక్షల 92,500ల నగదును ఎత్తుకెళ్లారు. వారు వెళ్లిపోతూ ఏటీఎం షట్టర్‌ను సగం వరకు మూసి ఉంచడం తో.. అది రిపేరులో ఉందన్న భావనతో కస్టమర్లు ఎవరూ లోపలికి వెళ్లలేదు. దీంతో చోరీ జరిగిన విషయాన్ని బ్యాంక్ అధికారులు ఆలస్యంగా గమనించారు.దుండగలు చోరీ సమయంలో పలు జాగ్రత్తలు తీసుకున్నారు. సీసీ కెమెరాలకు నల్లటి స్ప్రే కొట్టి, వాటి పరికరాలన్నింటినీ తమతో తీసుకెళ్లారు. మెషిన్‌ను కట్ చేస్తున్న సమయంలో అందులోని కరెన్సీ కాలిపోకుండా నీటిని చల్లుతూ జాగ్రత్తలు తీ సుకున్నారు. ఒక వాహనంలో వచ్చి పకడ్బందీ ప్ర ణాళికతో ఏటీఎంను చోరీ చేసినట్లు డీఎస్పీ తెలిపా రు. ఘటనా స్థలాన్ని వనపర్తి ఏఎస్పీ రాందాస్ తే జావత్ సందర్శించారు. క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. ఏటీఎంల సూపర్‌వైజర్ నర్సింహాగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్న ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు.

## పాడిని రోడ్డున పడేశారు




**కల్వకుర్తి–నవభూమి** : బకాయి ఉన్న నాలుగు పాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం కల్వకుర్తి పాలశీతలీకరణ కేంద్రం ఎదుట కల్వకుర్తి– హైదరాబాద్ ప్రధాన రహదారిపై పాడి రైతులు ధర్నా నిర్వహించారు. కొందరు రైతులు రోడ్డుపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయ డెయిరీకి పాలుపోస్తున్నామని, కాం గ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చే శారు. 15 రోజులకు చెల్లించాల్సిన పాలబిల్లులు 4 వి డుతలుగా పెండింగ్‌లో ఉన్నాయని, పాడిని నమ్ముకొని బతుకున్న తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయ ని వాపోయారు. ఇంటి ఖర్చులు, కిరాణ, పశువుల దాణ, పిల్లల స్కూల్, కాలేజీ ఫీజులకు పాల బిల్లులే ఆధారమన్నారు.రెండు నెలలుగా బకాయిలు ఉండడంతో దిక్కుతోచకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన నాటి నుం చే ఈ పరిస్థితి దాపురించిందని, రైతులను అరిగోసకు గురిచేస్తున్నదని మం డిపడ్డారు. ఒక్కో పాడి రైతుకు 4 బిల్లులకు గానూ సరాసరి రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు విజయ డెయిరీ బ కాయి ఉందని చెప్పారు. రైతులంటే ప్రభు త్వం చిన్నచూపు చూస్తున్నదని మండిపడ్డారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న నాలుగు బిల్లులను ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాడిరైతులు కిశోర్, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,

## పట్టుబడ్డది ఒకరు.. కేసులు మరొకరిపై.

**ఆసిఫాబాద్‌–నవభూమి** : సమాజంలో పలుకుబడి, రాజకీయ అండదండలు, ఆర్థిక బలం ఉంటే చాలు పేకాడుతూ పోలీసులకు పట్టుబడ్డ ఎలాంటి కేసులు కాకుండా బయటపడొచ్చు. మామూళ్లు ఇస్తే చాలు పట్టుబడిన వారికి బదులుగా వేరే వాళ్లపై కేసులు నమోదు చేస్తారు. డబ్బులు ఇస్తే చాలు పోలీసులను మేనేజ్ చేయవచ్చని తెలిపారు. పేకాడుతూ పట్టుబడిన బడా బాబులకు బదులుగా వారి అనుచరులు, డ్రైవర్లపైనో నామమాత్రంగా కేసులు నమోదు చేయించి, వెంటనే బయటకు తేవచ్చు. ఇలాంటి సంఘటనే వాంకిడి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగినట్లు ఆరోపణలున్నాయి. మంచిర్యాల జిల్లా తాండూరు చెందిన కొంత మంది రాజకీయ నాయకులు వాంకిడి మండలంలోని సరండి గ్రామ సమీపంలోని ఓ చెరువు వద్ద పేకాడుతున్నారన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు రైడ్ చేశారు.

# పేరుకు వంద పడకల దవాఖాన




**అచ్చంపేట–నవభూమి** : అచ్చంపేట దవాఖాన పేరుకే వంద పడకల స్థాయి.. కానీ రోగులకు మాత్రం సరిపడా సదుపాయాలు కరువయ్యాయి. అందుబాటులో డాక్టర్లు, మంచాలు లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. రెండు నెలల నుంచి సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండడంతో వైద్యశాల రోగులతో కిక్కిరిసిపోతున్నది. నిత్యం వందలాదిగా తరలివస్తుండడంతో చికిత్స కోసం బారులుదీరుతున్నారు. రోగులను పరీక్షించిన డాక్టర్లు వివిధ రకాల పరీక్షల కోసం రెఫర్ చేస్తున్నారు. వారు టెస్టులు చేయించుకొని చికిత్సలు చేయించుకుంటుండడంతో వైద్యశాల 3వ అంతస్తులో ఉన్న 4వ రూంలో మధ్యాహ్నం 12 గంటల వరకే బెడ్లన్నీ ఫు ల్ అవుతున్నాయి. ఈ వార్డులో విధుల్లో ఉండే ఇద్దరు నర్సింగ్ సిబ్బంది ఇక్కడి రోగులకు చికిత్సలు అందిస్తున్నారు.తక్కువగా మంచాలు ఉండడంతో ఒక్కో బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. మంచాలు ఖాళీ గా ఉంటేనే చేర్చుకుంటామని నర్సింగ్ ఆఫీసర్లు తెగేసి చెబుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. దీంతో చేసేది లేక కొందరు పక్కవారిని బతిమిలాడి సెలెన్ ఎక్కించుకుంటుండగా.. మరికొందరు.. వార్డులో నేలపై కూర్చుంటున్నారు. మరికొందరు మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు దవాఖానల దారి పడుతున్నారు. సర్కా రు దవాఖానల్లో వైద్యం చేయించుకోవాలంటే రోగికి కచ్చితంగా సహాయకుడు అవసరమని, ఆధార్ కార్డుతో రావాలని సిబ్బంది సూచిస్తున్నారు.తన తల్లికి మలేరియా వచ్చిందని డాక్టర్లు టెస్టుల అనంతరం నిర్ధారించారని అమ్రాబాద్ మండలం మాధవానిపల్లికి చెందిన ఆమె సహాయకుడు కార్తీక్ తెలిపాడు. అయితే ఇక్కడ సరిపడా మంచాలు లేక చికిత్సకు ఆలస్యం చేస్తున్నారన్నాడు. బెడ్లు లేకపోవడంతో ఇందుకు కారణంగా చెబుతున్నాడు.తన కొడుకు జయంత్‌కు టైఫాయిడ్ రాగా వంద పడకల దవాఖానకు వచ్చానని, ఇక్కడి డాక్టర్ మూత్రోజుల కోర్సుకు రెఫర్ చేయగా.. పడుకోనికే సరిపడా బెడ్లు లేవని బొమ్మనపల్లికి చెందిన నారమోని వెంకటయ్య వాపోయాడు. దీంతో ఇతరులను బతిమిలాడి తన కొడుక్కి సెలెన్ బాటిల్ ఎక్కించేందుకు ఒప్పించామన్నాడు.బెడ్ల కొరతతో ఒకే మంచంపై తాను, తన బావ సింగారానికి చెందిన చంద్రునాయక్ సెలెన్ బాటిల్ ఎక్కించుకున్నామని మండలంలోని కిష్ట తండాకు చెందిన మంగ్లా వాపోయాడు. నిత్యం మధ్యాహ్నం 12 గంటల వరకే ఉంటుందని, తర్వాత ఇచ్చేది లేదని ఇక్కడి సిబ్బంది చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు.బల్మూర్ మండలం బాణాలకు చెందిన చంద్రకళ ఇద్దరు కుమారులకు టైఫాయిడ్ రాగా, పది రోజుల కిందట అచ్చంపేట దవాఖానకు వచ్చింది. అయితే వైద్యం చేయించేందుకు సరిపడా మంచాలు లేవని అక్కడి సిబ్బంది చికిత్సకు నిరాకరించారని వాపోయింది. ఉదయం 10 గంటల్లోపు వస్తేనే డాక్టర్ పరీక్షిస్తారని.. తర్వాత టెస్టులు చేయించుకోవాలంటే అక్కడి సిబ్బంది లేనిపోని రూల్స్ అంటూ మాట్లాడుతున్నారని,

**ఇదెక్కడి దవాఖాన అంటూ మండిపడిరేది.**

బల్మూరు మండలం జిన్‌కుంటకు చెందిన బాలస్వామి ఎడమ చేయి చిటికెన వేలకు ప్రమాదవశాత్తు గాయమైంది. దీంతో సర్కారు దవాఖానకు మధ్యాహ్నం వస్తే డాక్టర్ పరీక్షించి ఇంజక్షన్ వేసుకోవాలని తెల్ల కాగితంపై రాసి ఇచ్చారు. అయితే మధ్యాహ్నం దాటడంతో సూది మందులు ఇవ్వడానికి ఆరోగ్య సిబ్బంది నిరాకరించారని సదరు వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు.

**మందులు బయటకు రాస్తున్న వైద్యులు**

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది.. అచ్చంపేట వంద పడకల దవాఖాన పరిస్థితి. వివిధ రోగాల బారిన పడి దవాఖానకు వచ్చిన వారికి మందుల కొరత వేధిస్తున్నది. వైద్యులు చీటీపై మందులు రాసి పంపిస్తుండ డంతో రోగులు, వారి సహాయకులు ప్రైవేటు మెడికల్ షాపులకు పరుగులు పెడుతున్నారు. శనివారం అచ్చంపేట దవాఖానను 'నమస్తే తెలంగాణ' విజిట్ చేయగా, పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో ప్రజలు సర్కారు దవాఖానకు క్యూ కడుతున్నారు. దగ్గు, జ్వరం, సర్ది, ఒళ్లు, మోకాళ్ల నొప్పులతో వైద్యం కోసం దవాఖానకు వస్తున్నారు. అయితే వైద్యులు, సిబ్బంది కొరతతో వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా లేవన్నారు. బయటి నుంచి వాటర్ బాటిళ్లు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. ఇక్కడ అన్నీ సమస్యలే అంటూ అసహనం చెందారు.

**స్థాయి 100 పడకలైనా.. 70 పడకలకే అనుమతి**

అచ్చంపేట దవాఖాన వంద పడకలదైనా అనుమతులు మాత్రం 70 పడకలకే ప్రభుత్వం ఇచ్చింది. పూర్తిస్థాయిలో పడకలకు సరిపడాడాక్టర్లు లేరని 44 మందికిగానూ కేవలం 10 మందిని మాత్రమే నియమించింది. రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో స్థాయిని పెంచడంతోపాటు వైద్యులనూ కేటాయించాలి. అలాగే శానిటరీ సిబ్బంది కొరత ఉన్నదని, స్థాయి పెంపు చేయాల్సిందిగా నివేదికలు అందించాం. నిర్ణయం ప్రభుత్వం చేతుల్లో ఉంది. నెల రోజుల నుంచి సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండడంతో రోగులు పెద్ద మొత్తంలో దవాఖానకు వస్తున్నారు. బెడ్లు సరిపడాలేని మాట వాస్తవమే.. ప్రస్తుతం కేవలం 70 వరకు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వాటిపైనే రోగులకు సిబ్బంది వైద్య చికిత్సలు అందిస్తున్నారు. అదనంగా బెడ్ల కోసం వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు నివేదించాం. సర్కారు మంజూరు చేయాల్సి ఉంది.

**టెస్టులు చేయడానికి సిబ్బంది లేరు..**

దవాఖానకు రోగులు అధికంగా వస్తున్నారు. సీజనల్ వ్యాధులతో టెస్టులు చేయించు కోవాలని డాక్టర్లు సూచిస్తూ చిట్టీ రాసిస్తున్నారు. టెస్టుల కోసం చిట్టీలు పట్టుకొని గంటల తరబడి లైన్‌లో నిల్చుంటున్నాం. సరిపడా సిబ్బంది లేకపోవడంతో బాగా ఆలస్యమవుతున్నది. గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఓపీ చూస్తుండడంతో మధ్యాహ్నం వరకు కూడా రోగులు వైద్యం చేయించుకోవడానికి బారులు తీరారు. సిబ్బంది కొరత తీర్చాలి.

**మందులు బయటికే అంటుండ్రు**

మా పాపకు జ్వరంతోపాటు సర్ది అయ్యింది. శనివారం సర్కారు దవాఖానకు తీసుకొచ్చి డాక్టర్ సలహా మేరకు టెస్టులు చేయించా. డాక్టర్ రిపోర్టులు చేసి నాలుగు రకాల మందులు రాసిచ్చాడు. మందులు తీసుకునేందుకు వెళితే సిబ్బంది ఒక్క దగ్గు మందు చేతికి ఇచ్చి మిగతావి దవాఖానలో సప్లయ్ లేదు బయటికెళ్లి తీసుకోవాలని చెప్పారు. ప్రైవేట్‌కు వెళ్లి చూయించుకోలేని పరిస్థితుల్లోనే సర్కారు దవాఖానకు వచ్చాం. ఇక్కడ కూడా అవి లేవు, ఇవి లేవు అంటూ ప్రతీది బయటకు రాస్తే మేం ఏం చేయాలి.

# ట్యూబ్‌లైట్ తయారీపై విద్యార్థులకు వర్క్‌షాప్

**నారాయణపేట–నవభూమి** : మండలంలోని జాజాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి 8, 9వ తరగతి విద్యార్థులకు ఎల్‌ఈడీ ట్యూబ్‌లైట్ తయారీ, వర్మికంపోస్ట్ ఎరువుల తయారీపై ఒక్క రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ వాతావరణ మంత్రిత్వ శాఖ, జాతీయ హరితదళం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌జీసీ రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్, ఇన్‌చార్జి అకాడమిక్ మానిటరింగ్ అధికారి రాంచంద్రాచారి, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, మొబైలింగ్ అధికారి రాజేంద్రకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం భారతి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థుల మేధస్సును పదును పెట్టడం జరుగుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 36 పాఠశాలల నుంచి 140 మంది విద్యార్థులు, 36 మంది గైడ్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. అనంతరం ధ్రువపత్రాలు అందజేశారు. భానుప్రకాశ్ పాల్గొన్నారు.



## ఓల్వో బస్సు బోల్తా: ఒకరి మృతి



**అడ్డాకుల–నవభూమి:** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రం వద్ద గల 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఓల్వో బస్సు బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పాండిచ్చేరి నుంచి శు క్రవారం సాయంత్రం 27 మంది ప్రయాణికులతో బీఎంసీసీ ట్రాన్స్‌ఫోర్ట్‌కు చెందిన ఓల్వో బస్సు హైదరాబాద్‌కు బయలు దేరింది. శనివారం ఉదయం స్నేహ చికెన్ ఫాంకు చెందిన కోళ్ల డీసీఎం వాహనం కొత్తకోట వైపు నుంచి అడ్డాకుల దగ్గర యూ టర్న్ తీసుకుంటుండగా గమనించని ఓల్వో బస్సు డ్రైవర్ అదుపు తప్పి వెనుకవైపు నుంచి బలంగా ఢీకొట్టాడు. బస్సు ఫల్టీలు కొట్టి కింద పడిపోయింది. అదే సమయంలో కృష్ణయ్య (52), అంజనేయులు అనే ఇద్దరు గ్రామస్థులు బహిర్భూమికి వెళ్లి రోడ్డు పక్కన ఉండగా బస్సు నేరుగా కృష్ణయ్యపై పడింది. రోడ్డు రాపిడికి కృష్ణయ్య శరీరం మాంసపు ముద్దగా మారింది. బస్సులోని ప్రయాణికులు కుమార్, శ్యామ్‌కుమార్, కిరణ్, బస్సు డ్రైవర్ వెంకటేశ్‌లకు స్వల్ప గాయాలు కాగా ఎల్‌అండ్‌టీ, 108 అంబులెన్స్, పోలీస్ సిబ్బంది క్షతగాత్రులను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు క్రేన్ సహాయంతో బోల్తాపడిన బస్సును పక్కకుతీసి ట్రాఫిక్‌ను ని యంత్రించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉ న్నారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. కాగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాలుడి కిడ్నాప్

**వనపర్తి–నవభూమి** : వనపర్తి బస్టాండ్‌లో ఎనిమిది నెలల బాలుడి కిడ్నాప్ కలకలం సృష్టించింది. వనపర్తి జిల్లా ఏదుల గ్రామానికి చెందిన స్వప్న అనే ఓ మహిళ తన ఎనిమిది నెలల బాలుడిని తీసుకొని చికిత్స నిమిత్తం శనివారం ఉదయం 10 గంటలకు వనపర్తి బస్టాండ్‌కు వచ్చింది. బస్టాండ్‌లో దిగగానే ఆమె పక్కనే ఉన్న ఓ యువతికి తన కుమారుడిని అప్పగించి వాష్‌రూంకు వెళ్లింది. వెంటనే వచ్చి చూసేసరికి బాలుడు, ఆ యువతి కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని తన తమ్ముడు మధుకు ఫోన్ ద్వారా తెలియజేసింది. వెంటనే మధు వనపర్తిలో ఉన్న తన స్నేహితులకు సమాచారం ఇచ్చి అందరూ కలిసి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రామరాజు, జయన్న లు అప్రమత్తమై బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించడంతో బాలుడిని ఎత్తుకున్న యువతి హైదరాబాద్ బస్సు ఎక్కి వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులు డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా బస్సు నెంబర్ ఆధారంగా బస్సులో ఉన్న డ్రైవర్, కండక్టర్‌కు ఫోన్ చేసి విషయం చెప్పడంతో బస్సులో బాలుడిని ఎత్తుకున్న యువతి ఉన్నదని గుర్తించారు. వారు అప్రమత్తమై ఆ బస్సును పోలీసుల సూచన మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. వనపర్తి పోలీసులు కిడ్నాపకు గురైన బాలుడితో పాటు నిందితురాలిని వనపర్తి స్టేషన్‌కు తీసుకొచ్చారు. పోలీసులు అదుపులోకి తీసుకొని ఆ యువతిని విచారించగా పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పారు.

## సైనికుల్లా పనిచేయాలి

**హుస్నాబాద్‌–నవభూమి** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ ఏది వచ్చినా మెజార్టీ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకొని సత్తాచాటుదామని, బీఆర్ఎస్ కార్యకర్తల బలమేమిటో నిరూపించుకుందామన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇక నుంచి గ్రామ స్థాయి సమావేశాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీని నమ్ముకొని ఇన్నేండ్లు ఉన్న కార్యకర్తలకు ప్రాధాన్యతనిస్తామని చెప్పారు.




# అడ్డాకులలో ఘోర రోడ్డు ప్రమాదం

**మూసాపేట–నవభూమి** : వోల్వో బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా, ఎనిమిది మంది గాయపడిన ఘటన అడ్డాకుల మ ండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఇందుకు సం బంధించి పోలీసులు, స్థానికుల కథనం ప్రకా రం.. వోల్వో బస్సు శుక్రవారం రాత్రి బెంగుళూరు నుంచి 27మందితో హైదరాబాద్‌కు బయలుదేరింది. శనివారం తెల్లవారుజామున అడ్డాకుల పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే ఆ సమయంలోనే జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి వస్తున్న లారీ యూటర్న్ తీసుకొని తిరిగి హైదరాబాద్ వైపు వెళ్తుండగా బెంగళూర్ నుంచి వస్తున్న వోల్వో బస్సు ఢీ కొట్టి బోల్తాపడింది. అలాగే వోల్వో బస్సులో ప్ర యాణికులు ఎనిమిది మందికి గాయాలయ్యాయి. డ్రైవర్ వెంకటేశ్, కుమార్, శ్యాం కు మార్, కిరణ్‌కు తీ వ్ర గాయాలు కా గా, మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం ఎల్‌అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. బస్సులో ఉన్న మిగతా వారిని పోలీసు లు వేరే బస్సులో హైదరాబాద్‌కు తరలించారు. రో డ్డుకు అడ్డంగా పడి ఉన్న బస్సును ఎల్‌అండ్‌టీ సి బ్బంది క్రేన్ల సహాయంతో పక్కకు తొలగించి ట్రా ఫిక్‌ను క్లియర్ చేశారు.

**బస్సు మీదపడి మాంసపు ముద్దగా..**

వోల్వో బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో జాతీయ రహదారి పక్కనే బహిర్భూమికి





వెళ్లిన అడ్డాకులకు చెందిన ఆటోడ్రైవర్ కృష్ణయ్యపై వేగంగా బస్సు వచ్చి పడడంతో శరీరం మొత్తం ఛిద్రమై మాంసపు ముద్దగా మారింది. కాగా, మృతుడు కృష్ణయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# ఫలితాలపై ప్రభావం చూపే ముప్పు

**కరీంనగర్–నవభూమి** : పాఠశాల విద్య బోధకుల కొరతతో అస్తవ్యస్తంగా మారుతున్నది. విద్యాసంవత్సరం ప్రారంభమైన కొద్ది రోజులకే టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను రాష్ట్ర విద్యాశాఖ ఇవ్వాల్సి ఉండగా, సగం విద్యాసంవత్సరం పూర్తయిన తర్వాత ఈ నెల 20న జారీ చేసింది. నిజానికి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయడంతో పాటు అధిక విద్యార్థులున్న పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, లేదా విద్యా వలంటీర్లను నియమించాలని కోరుతూ అనేక వర్గాల నుంచి గతంలోనే ప్రభుత్వానికి విజప్తులు అందాయి. అయినా ప్రభుత్వం వాటిని లెక్క చేయలేదు. ఈ నేపథ్యంలో స్థానికంగా వచ్చిన ఒత్తిళ్ల మేరకు డీఈవోలు ఇటీవల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. సర్దుబాటు చేసినా, ఇంకా మెజార్టీ పాఠశాల్లలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నట్టు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి ఉమ్మడి జిల్లాలో 2,465 పాఠశాలలున్నాయి. వీటిలో కేవలం 68 శాతం బడుల్లో మాత్రమే పూర్తి స్థాయి బోధకులున్నారని, ఇంకా 32 శాతం బడుల్లో ఖాళీలు ఉండడం వల్ల బోధన సరిగా జరగడం లేదని ఉపాధ్యాయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. నిజానికి సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే ఇంకా 25 శాతానికిపైగా బడుల్లో బోధకుల కొరత ఉందని సర్వేలు చెబుతున్నాయి. ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని, విద్యావలంటీర్లను ఇవ్వాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలతోపాటు ఉపాధ్యాయ సంఘాలు కొన్నాళ్లుగా మొర పెట్టుకుంటున్నాయి. ఈ విషయంపై ఏమాత్రం స్పందించని ప్రభుత్వం, కేవలం మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు మాత్రమే విద్యా వలంటీర్లను నియమించుకోవడానికి అవకాశం ఇచ్చింది. నిజానికి క్షేత్రస్థాయి పరిస్థితులు చూసినా, లేదా ఉపాధ్యాయ వర్గాలు, ఆయా జిల్లాల మండల, విద్యాశాఖ కార్యాలయాల ద్వారా వస్తున్న సమాచారం ప్రకారం చూస్తే ఉమ్మడి జిల్లాలో సుమారు 600కుపైగా విద్యా వలంటీర్ల పోస్టులు తక్షణం అవసరం ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తే సర్కారు బడుల్లో చదువులు సజావుగా సాగేవి. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. దీంతో మెజార్టీ పాఠశాలల్లో సబ్జెక్టు బోధించే వారు లేక చదువులు చతికిల పడుతున్నాయన్న ఆవేదన ఉపాధ్యాయుల్లో వ్యక్తమవుతున్నది.

**రిలీవ్‌కాని వారిపై చర్యలేవి?**

క్షేత్రస్థాయి నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని ఆయా జిల్లాల్లో జిల్లా విద్యాధికారులు కలెక్టర్ల అనుమతితో టీచర్లను సర్దుబాటు చేస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని ఆ ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మేరకు పలువురు ఉపాధ్యాయులు



వాళ్లకు కేటాయించిన పాఠశాలల్లో చేరి విధులు నిర్వర్తిస్తుండగా, ఉమ్మడి జిల్లాలో 72 మంది టీచర్లు జిల్లా విద్యాధికారులు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేసినట్లుగా తెలిసింది. ఉత్తర్వులు అందగానే అధికారపార్టీ నాయకుల వద్దకు వెళ్లి, వాళ్ల ఉత్తర్వులు నిలుపుచేసేలా డీఈవోలతో పాటు మండల విద్యాధికారులపై ఒత్తిళ్లు చేయించారు. దీంతో సర్దుబాటు పూర్తిస్థాయిలో చేయలేని పరిస్థితి ఏర్పడింది. అయితే కొన్ని చోట్ల నిబంధనలు ఉల్లంఘించిన ఉపాధ్యాయులకు మాత్రం అధికారులు షోకాజ్ నోటీసులు అందించి, ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు చూసుకొని, తమకు ఏమీ కాదులే అన్న భరోసా వారిలో వ్యక్తమవుతున్నది. ఈ పరిస్థితులో ఉన్నాధికారులు కూడా వెనుకా ముందు ఆలోచిస్తున్నారు. రాజకీయ నాయకులను కాదంటే, తమ ఉద్యోగాలకు ఎక్కడ ఇబ్బందవుతుందోనన్న నిబంధనలు బేఖాతరు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖే ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆ అవకాశాన్ని పరిగణలోకి తీసుకొని, గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసే అవకాశం ఆయా జిల్లా విద్యాశాఖాధికారులకు ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఉత్తర్వులు ధిక్కరిస్తూ యథాస్థానంలో కొనసాగుతున్న ఉపాధ్యాయులను ముందుగా రిలీవ్ అయ్యేలా విద్యాధికారులు చర్యలు తీసుకోవాలి. అలా జరిగితేనే విద్యార్థులకు కొంత మేరకైనా బోధన అందే అవకాశం ఉన్నది. ఇదే సమయంలో టీచర్ల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించుకునేందుకు ప్రభుత్వానికి వివరాలు సమర్పించాల్సిన అవసరం ఉందని, అలా జరిగితే కనీసం ఇప్పటి నుంచైనా చదువులు సజావుగాసాగేందుకు అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ వైద్య సేవలు

**గంభీరావుపేట–నవభూమి** : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు విలువైన సలహాలు అందించడమే లక్ష్యంగా ఎం స్వార్థ్, నాబార్డ్ ఆధ్వర్యంలో ఈ–క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నది. అందులో భాగంగా గంభీరావుపేట ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘ ఆవరణలో రాష్ట్రంలోనే ప్రథమం గా ఏర్పాటు చేయగా, శనివా రం నాబార్డు రిసోర్సు పర్సన్ షరీఫ్, నాఫ్స్ కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఎం స్వాస్థ్ సౌత్ ఇండియా మార్కెటింగ్ రీజినల్ హెడ్ శరత్‌చంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ– క్లినిక్ ద్వారా అందిస్తున్న డిజిటల్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఘనంగా ప్రపంచ శాంతి దినోత్సవం




**మక్తల్–నవభూమి :** అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విశ్రాంత పీఈటీ బి.గోపాలం ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, ద్వేశంతో ఎవరిని గెలవలేము.. శాంతితో ప్రపంచాన్ని గెలవవచ్చని వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని విశ్రాంత పీఈటీ గోపాలం ప్రారం భించి, మాట్లాడారు. 1981 సెప్టెంబరు 21న ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసి ప్రతీ ఏటా ప్రపంచ శాంతి దినోత్సవం జరుపుకోవాలన్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు శాంతికి కట్టుబడి మతసామర్యం కాపాడేందుకు కృషి చేయాలని, ఒక దేశంపై మరో దేశం ఆక్రమణలు చేయరాదన్నారు. ఎవరి మతాలు వారివే అని ఎవరి ప్రభుత్వం వారిదే అన్నారు. అన్ని మతాల సంస్కృతిని కాపాడాలన్నారు. ప్రతి ఒక్కరూ కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదర భావాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఈటీలు దామోదర్, అంబ్రేష్, జగదీష్‌కుమార్, సతీష్, మహబూబ్ అలీ, జగదీష్, ఇందిరా, రాజేశ్వరీ, సల్మాన్, ఈశ్వరీ, సమీనా పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలో మెరుగైన సేవలు



**ఊట్కూర్–నవభూమి :** గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని కొల్లూర్ పల్లె దవాఖాన, ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పల్లె దవాఖా నాలో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీతో పాటు మౌలిక వసతులు ఎలా ఉన్నాయని అడిగారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద, వైద్య రంగానికి అధిక ప్రా ధాన్యం ఇస్తుందన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్ర మత్తంగా ఉండాలన్నారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. గణితంపై విద్యార్థులు ప ట్టు సాధించాలన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా అన్నారు. కాంగ్రెస్ నాయకులు సంవృద్ధి, గోవిందురాజు పాల్గొన్నారు.

## కరీంనగరంలోకి కొత్తపల్లి

**కరీంనగర్–నవభూమి :** ఐదేళ్ల కిత్రం కరీంనగర్ నగరపాలక సంస్థలో చుట్టూ ఉన్న తొమ్మిది గ్రామాలను విలీనం చేశారు. కాగా, ప్రస్తుతం మరో ఆరు గ్రామాలతోపాటు, కొత్తపల్లి మున్సిపాలిటీని విలీనం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. పెరుగుతున్న నగర జనాభాతో చుట్టూ ఉన్న గ్రామాల్లోనూ నివాసాలు పెరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర సౌకర్యాలను పెంచేందుకు ఆయా గ్రామాలను నగరపాలక సంస్థలో విలీనం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శివారు గ్రామాలను విలీనం చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,




# తెలంగాణ సుర'వరం'



**మహబూబ్‌నగర్–నవభూమి :** సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా తెలుగు బాష ఉన్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటున్నారు. సురవరం ఏబీఎం మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను, హైదరాబాద్ నిజాం కాలేజీలో ఇంటర్, మద్రాస్ ప్రెసిడెన్సీలో బీఏ, బీఎల్ చదివారు. ఆయన పేరును సార్థకం చేసేలా తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడంపై ఉమ్మడి జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు, కుటుంబ సభ్యులు, భాషా పండితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో తెలుగు భాషను మాతృ భాషగా, రాజ్య బాషగా మార్చడంలో ఆయన సేవలు మరువలేనివని కొనియాడుతున్నారు. గత ప్రభుత్వాల హయాం నుంచి సురవరం ప్రతాపరెడ్డిని పలు సందర్భాల్లో గుర్తు చేసుకుంటున్నారు. ట్యాంక్‌బండ్, మహబూబ్‌నగర్, వనపర్తి, స్వగ్రామం ఇటిక్యాలపాడులో తన విగ్రహాలు ఏర్పాటు చేసి ఏటా వర్ధంతి, జయంతులకు స్మరించుకుంటున్నారు.

### సాంస్కృతిక చరిత్రలో ఆయన ఒక అధ్యాయం

తెలంగాణ స్థానిక చరిత్ర, ఇక్కడి సాహిత్యం, ప్రజల కడగండ్లను కళ్లకు కట్టినట్లు తెలియజేయాలని తపన ఉన్న సురవరం.. ఆ దిశగా అనేక సేవలు అందించారు. తెలంగాణలో కవులు లేరనే నిందా వ్యాఖ్యలను సవాలుగా తీసుకుని ఏకంగా 354 మంది తెలంగాణ కవుల పద్యాలు, శ్లోకాలు, రచనలను గోల్కొండ కవుల సంచిక పేరుతో వెలువరించారు. అందులో పాలమూరు జిల్లాకు చెందిన 87 మంది కవుల వివరాలు కూడా ఉన్నాయి. ఇప్పటికీ ఇది ఒక ప్రామాణిక గ్రంథంగా ఉంది. 1926లో తెలుగు బాషా వికాసానికి దోహదపడే విధంగా గోల్కొండ పత్రికను స్థాపించి.. సంపాదకులుగా వ్యవహరించారు. నిజాం కాలంలో రాజ్య భాష, పాలన, వ్యవహార భాషగా ఉర్దూ ఉండగా.. తెలుగులో రెండు వార పత్రికలు మాత్రమే ఉం డేవి. ఆ తర్వాత సురవరం భారతీ సాహిత్య, ప్రజావాణి పత్రికలను కూడా స్థాపించి నడిపా రు. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫా ర్సీ, ఆంగ్ల భాషల్లో నిష్ణాతులుగా ఉన్న ఆ యన నైజాం నిరంకుశ పాలనలో తెలుగు వారి అణిచివేతను వ్యతిరేకించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు తెలుగు భాష, సంస్కృత వికాసానికి ఎనలేని సేవలు అందించారు. తెలంగాణ గ్రంథాలయ ఉద్యమంలోనూ ఆయన పాత్ర చాలా కీలకం. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు ఆయన అధ్యక్షత వహించారు. 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్‌కు కూడా అధ్యక్షులుగా పని చేశారు. రెడ్డి హాస్టల్ కార్యదర్శిగా ఉన్నప్పుడు వేయి గ్రంథాలు ఉన్న లైబ్రరీని 11 వేల గ్రంథాలకు పెంచి.. విద్యార్థుల బాషాభివృద్ధికి కృషి చేశారు. అలాగే 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించి, ఆంధ్ర మహాసభ కార్యకలాపాలన్నీ తెలుగులోనే జరగాలని తీర్మానం చేయించారు. ఇందుర్తి ప్రభాకర్‌రావు, ఎల్లూరి శివారెడ్డి, ముద్దసాని రామిరెడ్డి వంటి వారు ఆయన జీవితం, రచనలపై సమగ్ర పరిశీలన చేస్తూ గ్రంథాలు కూడా రాశారు.

### వనపర్తి మొదటి శాసన సభ్యులు

సురవరం ప్రతాపరెడ్డి.. హైదరాబాద్ రాష్ట్రానికి జరిగిన మొదటి ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి అయిన న్యాయవాది వి.రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. ఆయనకు మొదటి నుంచి రాజకీయాలు అంటే ఆసక్తి లేకపోయినా.. కాంగ్రెస్ పార్టీ, సన్నిహితుల ఒత్తిడితో పోటీచేసి గెలుపొందారు. అప్పుడు జిల్లా వ్యక్తి అయిన బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాజకీయాలనే చీకటి బజారులో తాను, తనవంటి వారు పనికిరారు అని పేర్కొని.. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన రాసిన వాటిలో ఆంధ్రుల సాంఘిక చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. తెలంగాణలో కవులు లేరని చెప్పిన ఆంధ్ర పండిత విమర్శకుల నుంచి ప్రశంసలు పొందారు. గోల్కొండ కవుల సంచిక, ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హైందవ ధర్మవీరులు, హిందువుల పండుగలు, రామాయణ కాలం నాటి విశేషాలతో గ్రంథాలు రచించారు. భక్త తుకారాం, ఉచ్చల విషాదం అనే నాటకాలు కూడా రాశారు.

### గర్వించదగిన పరిణామం

తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉంది. అందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. తెలంగాణలో కవు లు లేరని అవహేళన చేసిన వారి సవాల్‌ను స్వీకరించి.. గోల్కొండ కవుల సంచిక తీసుకువచ్చిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిది. గత ప్రభుత్వాలు కూడా వారి పేరును ప్రతీ సందర్భంలో గుర్తు చేసుకున్నాయి. పాలమూరు యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని గతంలో నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసగౌడ్ కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.

### సమున్నత గౌరవం

తెలుగు భాష కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం పనిచేసిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి. వనపర్తి తొలి శాసన సభ్యులుగా పనిచేసిన ఆయన చరిత్రలో నిలిచిపోయారు. ఈ రోజు తెలంగాణ కవులు ప్రామాణిక గ్రంథంగా గోల్కొండ కవుల సంకలనం తీసుకుంటున్నారంటే ఆ రోజు ఆయన తెలంగాణకు చెందిన కవులను ఏ స్థాయిలో నిలబెట్టారో అర్థం చేసుకోవచ్చు. తెలుగు వర్సిటీకి ఆయన పేరు పెట్టినందుకు సీఎం రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

### ఆయన చరిత్ర ఈ తరానికి తెలియాలి

తెలంగాణ, తెలుగు భాషకు ఆత్మగౌరవ ప్రతీక సురవరం ప్రతాపరెడ్డి. ఆయన చేసిన సేవలు, ఆయన చరిత్ర ఈ తరానికి తెలియాలి. అందుకే గత ప్రభుత్వంలో నేను స్వయంగా ఆయన చేసిన సేవలపై సంకలనాలు ముద్రించి అందరికీ తెలియజేసే ప్రయత్నం చేసిందుకు గర్వపడుతున్నా. వనపర్తి తొలి శాసన సభ్యుడిగా ఆయన విగ్రహం పెట్టించాను. అప్పట్లోనే తెలుగు వర్సిటీకి ఆయన పేరు పెట్టాలని 126వ జయంత్రి సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలియజేశాను. తర్వాత ఎన్నికలు రావడం.. ప్రభుత్వం మారిపోవడం జరిగింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం.

### తెలుగు భాషకు సమున్నత సేవలు

తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషకు సమున్నతమైన సేవలు అందించన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి. ఒకనాడు తెలుగు మాట్లాడాటానికి ఇబ్బంది పడినటువంటి పరిస్థితుల్లో.. గో ల్కొండ పత్రిక ద్వారా తెలుగు భాషా సేవకు పాటుపడిన భాషాభిమాని ఆయన. నూరు సంవత్సరాల కిందటే తెలంగాణ ఆత్మగౌరవం సురవరం. సంస్థాన పాలకుల సహచర్యంతో తెలుగు బాషా సేవ సాహిత్య సృజనకు తనవంతు కృషి చేశారు.

### మాతృభాష మీద మమకారం పెంచిన వ్యక్తి

మాతృ భాష తెలుగు మీద మమకారం పెంచిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి. తెలుగు బాష ప్రజల భాషగా తీర్చిదిద్దేందుకు సార్వసత్త పరిషత్ ద్వారా ప్రాథమిక పాఠశాలల కొనసాగించారు. విద్యార్థులకు తెలు గుపై పట్టును పెంచేందుకు గ్రంథాలను సమకూర్చారు. గోల్కొండ, ప్రజావాణి పత్రికలను నిర్వహించి తెలంగాణ ప్రజలకు మాతృభాష మీద మమకారాన్ని పెంచిన మహానుభావుడు.

### సాహితీ లోకానికి ఆయన సేవలు అనన్యం

సురవరం ప్రతాపరెడ్డి పాలమూరు వాసి కావడం అందరికీ గర్వకారణం. తెలంగాణ ఆత్మగౌరవం, తెలుగు భాష ఖ్యాతిని పెంచిన ఘనత ఆయనది. ధిక్కార స్వరాన్ని కలం ద్వారా వినిపించారయాన. గోల్కొండ, ప్రజావాణి పత్రికల ద్వారా భాషోద్యమాలు నడిపారు. ఆయన స్ఫూర్తితోనే సాహితీ కళా వేదికను ప్రారంభించాం. ఆయన స్ఫూర్తితోనే మేము కూడా అందరూ పుస్తకాలు చదవడం కోసం వివిధ రకాల పుస్తకాలను సేకరిస్తున్నాం.

# లాభం కొండంత.. ఇచ్చేది పిసరంత

**మంచిర్యాల–నవభూమి :** సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కారు మోసం చేసిందని సింగరేణి కార్మికులు మండిపడుతున్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి లాభం రూ.4,701 కోట్లు అని ని న్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇందులో రూ.2,283 కోట్లు సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని పక్కన పెట్టి, మిగిలిన రూ. 2,414 కోట్లలోనే 33 శాతం వాటా రూ.796 కోట్లు కార్మికులకు ఇస్తున్నట్లు చెప్పారన్నారు. లాభాల్లో వాటా ఇస్తే మొత్తం రూ.4,701 కోట్లలో 33 శాతం అంటే రూ.1,550 కోట్లు ఇవ్వాలి. కానీ.. సగం ఇచ్చి గత ప్ర భుత్వం కంటే ఒక్క శాతం ఎక్కువ వాటా ఇచ్చామని సంకలు గుద్దుకోవ డం ఏంటని ప్రశ్నిస్తున్నారు.